‘ఉపాధి’కి ప్రణాళికలు సిద్ధం

- గ్రామసభల ద్వారా పనుల గుర్తింపు
- ఇప్పటికే పది గ్రామాల్లో సభలు పూర్తి.. ఏయే పనులు చేపట్టాలో తీర్మానాలు
- త్వరలో పనులు ప్రారంభిస్తామంటున్న అధికారులు



పెన్‌పహాడ్ మండలం చీదెళ్ల గ్రామసభలో మాట్లాడుతున్న అధికారి(ఫైల్)

పెన్‌పహాడ్ : జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా పనులు చేపట్టడానికి మండలంలోని అధికారులు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు. 2025–26 సంవత్సరానికి సంబంధించిన ఉపాధి హామీలో ఎలాంటి పనులు చేపట్టాలో, గ్రామ అవసరాలకు ఆ పనులు ఎలా ఉపయోగపడతాయో, ఆ పనులు గుర్తించేందుకు మండలంలోని ఆయా గ్రామాల్లో గ్రామసభలు నిర్వహిస్తున్నారు. ఈ గ్రామసభలో తీర్మానం చేసిన పనులను సద్వినియోగం చేసుకునేలా అధికారులు చర్యలు చేపడుతున్నారు. మండలంలోని 29 గ్రామ పంచాయతీలు ఉండగా 10గ్రామ పంచాయతీల్లో అధికారులు గ్రామ సభలు నిర్వహించి గ్రామంలో ఏయే పనులు చేపట్టాలో తీర్మానాలు చేశారు. మిగతా గ్రామాల్లో నవంబర్ 20 నాటికి గ్రామసభలు పూర్తి చేయనున్నట్లు అధికారులు తెలిపారు.

చేపట్టే పనులు ఇలా..

మురుగు నీరు రోడ్లపై పారకుండా ఇంటివద్దనే ఇంకుడుగుంతలను ఏర్పాటు చేయడం, కమ్యూనిటీ ఇంకుడు గుంతలు, ఫారం ఫాండ్స్, పశువుల పాకలు, రైతుల భూములను సారవంతం చేయడానికి చెరువు మట్టిని తరలించడం, పంట చేల వద్ద రోడ్ల నిర్మాణం, చేపల కుంటల నిర్మాణం, భూగర్భ జలాలు పెంపొందించేలా నీటి సంరక్షణ పనులు, సాగునీటి కాలువల పూడిక తీత, పండ్ల మొక్కల పెంపకం వంటి తదితర పనులను గుర్తిస్తున్నారు.

చేతి నిండా పని దొరుకుతుంది

ఉపాధి హామీ పనుల వలన కూలీలకు చేతి నిండా పని దొరుకుతుంది. వ్యవసాయ పనులు లేని సీజన్‌లో కూలీలు ఖాళీగా ఉండకుండా ఉపాధి హామీతో కూలీలకు ఇబ్బందులు లేకుండా పనులు దొరకుతున్నాయి.

– శ్రీనివాస్ ఉపాధి కూలీ, చీదెళ్ల

గ్రామ సభల్లో పనుల గుర్తింపు



మండలంలోని అన్ని గ్రామ పంచాయతీల్లో గ్రామసభలు నిర్వహిస్తున్నాం. గ్రామాల్లో ఏయే పనులు చేయాలో తీర్మానాలు కూడా చేస్తున్నారు. గ్రామాల్లో చేయాల్సిన పనుల వివరాలను తెప్పించుకుంటాం. జిల్లా ఉన్నతాధికారుల అనుమతి తీసుకుని త్వరలోనే గ్రామాల్లో ఉపాధి హామీ పనులు ప్రారంభిస్తాం.

– వెంకటేశ్వర్‌రావు ఎంపీడీఓ

నిష్పక్షపాతంగా విచారణ జరపాలని వినతి



ఎస్పీ సన్‌ప్రీత్ సింగ్‌కు వినతిపత్రం అందజేస్తున్న దళిత సంఘాల నాయకులు

సూర్యాపేటటౌన్ : దసరా పండుగ రోజు చిలుకూరు మండలం బేతవోలు గ్రామంలో దళితులపై జరిగిన దాడిపై నిష్పక్షపాతంగా విచారణ జరపాలని మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షుడు తలమల్ల హాస్సేన్, డీవైఎఫ్‌ఐ రాష్ట్ర అధ్యక్షుడు కోట రమేష్, కేవీపీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కోట గోపీ డిమాండ్ చేశారు. సోమవారం దళిత సంఘాల ఆధ్వర్యంలో ఎస్పీ సన్ ప్రీత్ సింగ్‌కు వినతి పత్రం అందజేసి మాట్లాడారు. నిందితులపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని కోరారు. ఉత్సవాల్లో పాల్గొన్న ఆ గ్రామానికి చెందిన వట్టికూటి నాగయ్య గుడిలో మూత్ర విసర్జన చేస్తుండగా ప్రశ్నించిన దళితులపై అకారణంగా మూకుమ్మడిగా 70మంది దాడి చేశారని తెలిపారు. పోలీసులు బాధితులైన దళితులపైనే లాఠీచార్జీ చేసి అక్రమ కేసులు నమోదు చేశారన్నారు. కార్యక్రమంలో కేవీపీఎస్ జిల్లా అధ్యక్షుడు నాగేశ్వరరావు, నాయకులు బొల్లెద్దు వినయ్, కట్ల మురళి, రమేష్, రామకృష్ణ, మరియమ్మ, శ్రీకాంత్, శివ, నవీన్, బూబమ్మ, రాజీవ్, వీరయ్య, సుమతి, విజయ పాల్గొన్నారు.

ఖోఖో పోటీలకు ఎంపిక



శ్రీవల్లి

చివ్వెంల : మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ గిరిజన బాలికల పాఠశాలకు చెందిన 8 వతరగతి విద్యార్థిని బి.శ్రీవల్లి ఉమ్మడి జిల్లాస్థాయి ఖోఖో పోటీలకు ఎంపికైనట్లు కళాశాల ప్రిన్సిపాల్ బి.నాగలక్ష్మి తెలిపారు. ఈనెల 19న సూర్యాపేట పట్టణంలో నిర్వహించిన జిల్లా అండర్–14 ఖోఖో విభాగంలో ప్రతిభ కనబర్చినందుకు నిర్వాహకులు ఎంపిక చేసినట్లు పేర్కొన్నారు. త్వరలో జరగబోయే ఉమ్మడి జిల్లాస్థాయి పోటీల్లో శ్రీవల్లి పాల్గొననున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా సోమవారం విద్యార్థినిని పాఠశాల ఉపాధ్యాయులు అభినందించారు.

‘తపస్’ ఉద్యమ కార్యాచరణ కరపత్రాల ఆవిష్కరణ



ఉద్యమ కరపత్రాల ఆవిష్కరిస్తున్న తపస్ ఉపాధ్యయ సంఘం నాయకులు

సూర్యాపేట : ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కారానికి తపస్(తెలంగాణ ఉపాధ్యాయ సంఘం) ఆధ్వర్యంలో చేపట్టనున్న ఉద్యమ కార్యాచరణ కరపత్రాలను సోమవారం సూర్యాపేట పట్టణంలోని జయ పాఠశాలలో ఆ సంఘం జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పర్వతం సంధ్యారాణి, యామా రమేష్ ఆవిష్కరించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పడి పది నెలలు కావస్తున్నా ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించడం లేదన్నారు. దీంతో తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర శాఖ ఒంటరిగా ఉద్యమ కార్యాచరణ ప్రకటించిందని పేర్కొన్నారు. ఇందులో భాగంగా మంగళవారం అన్ని పాఠశాలల్లో నల్లబ్యాడ్జీలతో నిరసన, 28 మండల తహసీల్దార్ కార్యాలయాల్లో వినతిపత్రాల సమర్పణ, నవంబర్ 5న కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా, 23న ధర్మాగ్రహ దీక్ష పేరుతో ఇందిరా పార్క్ వద్ద ధర్నా కార్యక్రమం చేపట్టనున్నట్లు వివరించారు. ఉపాధ్యాయులు స్వచ్ఛందంగా సంఘాలకు అతీతంగా ఈ కార్యక్రమాల్లో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో తపస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు బెల్లంకొండ రామ్మూర్తి, హరిప్రసాద్, బ్రహ్మచారి, తిరుమలేష్, బొలిశెట్టి శ్రీనివాస్, రామినేని శ్రీనివాస్, యామా రజినీ, శ్రీనివాసరావు, సురభి శ్రీధర్, జూలకంటి వెంకట్‌రెడ్డి, నాగిరెడ్డి జితేందర్‌రెడ్డి, బట్టిపల్లి సాయికుమార్, కోట శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు.

ధాన్యం దళారులకు విక్రయించి మోసపోవద్దు



తిరుమలగిరి: ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న తహసీల్దార్ హరిప్రసాద్

తిరుమలగిరి : రైతులు ధాన్యాన్ని దళారులకు విక్రయించి మోసపోవద్దని తహసీల్దార్ హరిప్రసాద్ సూచించారు. తిరుమలగిరి మండలంలోని వెలిశాల, గుండెపురి గ్రామాల్లో సెర్ప్, ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను సోమవారం ఆయన ప్రారంభించారు. తాలు, మట్టి పెల్లలు లేకుండా శుభ్రం చేసుకొని కొనుగోలు కేంద్రానికి తెచ్చి ప్రభుత్వం మద్దతు ధర పొందాలని కోరారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఆకుల వీరయ్య, దూపటి మల్లయ్య, మహిళా సమాఖ్య అధ్యక్షురాలు ఆలకుంట్ల ఉపేంద్ర, మాజీ జడ్పీటీసీ పాలకుర్తి రాజయ్య, లింగయ్య, ఏపీఎం మధుసూదన్, ఏవో నాగేశ్వరరావు, సీసీలు, విజయలక్ష్మి, ఇద్దయ్య, వీవోఏలు సరస్వతి, మాధవి, రైతులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించాలి

నూతనకల్ : రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని పీఏసీఎస్ చైర్‌పర్సన్ నాగం జయసుధాసుధాకర్‌రెడ్డి అన్నారు. సోమవారం మండల కేంద్రంలో ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలను ఆమె ప్రారంభించి మాట్లాడారు. రైతులు పండించిన ఉత్పత్తులను కొనుగోళు కేంద్రాల్లోనే విక్రయించి మద్దతు ధర పొందాలని సూచించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు తీగల గిరిధర్‌రెడ్డి, భూరెడ్డి సంజీవరెడ్డి, బొడ్డుపల్లి అంజయ్య, చురుకంటి చంద్రారెడ్డి, జటంగి గణేష్, బద్దం ప్రశాంత్, మరికంటి రమేష్, కొల్లు జనార్ధన్ రెడ్డి, భూరెడ్డి మధుకర్‌రెడ్డి పాల్గొన్నారు.

మద్దతు ధర పొందాలి

తుంగతు: రైతులు పీఏసీఎస్ ధాన్యం కొనుగోలు కేంద్రాలకు నాణ్యమైన ధాన్యాన్ని తీసుకొచ్చి ప్రభుత్వం అందించే మద్దతు ధరను పొందాలని డీసీసీబీ డైరెక్టర్ గుడిపాటి సైదులు అన్నారు. సోమవారం మండల పరిధిలోని వెలుగుపల్లి, అన్నారం గ్రామాల్లో రైతు సేవా సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించి మాట్లాడారు. కార్యక్రమంలో సీఈఓ వెంకటేశ్వర్లు, సింగిల్ విండో డైరెక్టర్లు డైరెక్టర్లు రవీందర్‌రెడ్డి, ఎంఏ మాజీద్, బిక్షం, యాకయ్య, రామనర్సయ్య, సిబ్బంది మహేష్, ఉమేష్ పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

అర్వపల్లి: ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని జాజిరెడ్డిగూడెం పీఏసీఎస్ చైర్మన్ కుంట్ల సురేందర్‌రెడ్డి కోరారు. మండల పరిధిలోని రామన్నగూడెంలో సోమవారం పీఏసీఎస్ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. రైతులు ధాన్యాన్ని ఆరబెట్టి తేవాలని సూచించారు. కార్యక్రమంలో సీఈఓ మేడబోయిన రామస్వామి, వెంకటయ్య, సీపీఎం మండల కార్యదర్శి వజ్జె శ్రీనివాస్, రమావత్ లాల్, మధు, రైతులు, పీఏసీఎస్ సిబ్బంది పాల్గొన్నారు.

నాణ్యమైన ధాన్యాన్ని తీసుకురావాలి

చివ్వెంల(సూర్యాపేట): రైతులు కొనుగోలు కేంద్రాలకు నాణ్యమైన ధాన్యాన్ని తీసుకువచ్చి మద్దతు ధర పొందాలని ఏపీఎం గుండాల సైదయ్య అన్నారు. సోమవారం మండల పరిధిలోని లక్ష్మణ్‌నాయక్ తండాలో ఏర్పాటు చేసిన ఐకేపీ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించి మాట్లాడారు. కార్యక్రమంలో సీసీలు వెంకన్న, ఉపేందర్ పాల్గొన్నారు.



నూతన్‌కల్ : కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న పీఏసీఎస్ చైర్‌పర్సన్ నాగం జయసుధ



తుంగతుర్తి : వెలుగుపల్లిలో పీఏసీఎస్ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న సైదులు



అర్వపల్లి : కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న పీఏసీఎస్ చైర్మన్ కుంట్ల సురేందర్‌రెడ్డి

ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సమస్యలు పరిషరిస్తాం



మాట్లాడుతున్న ఎంపీడీఓ వెంకటేశ్వరరావు

పెన్‌పహడ్ : మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నెలకొన్న సమస్యలు పరిష్కరిస్తామని ఎంపీడీఓ వెంకటేశ్వరరావు తెలిపారు. సోమవారం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నిర్వహించిన జన ఆరోగ్య సమితి సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఆరోగ్య కేంద్రంలో రోగులకు మూత్రశాలలు, తాగునీటి ప్లాంట్, ఉపకేంద్రం భవన నిర్మాణంలో జరుగుతున్న జాప్యం, విద్యుత్ కనెక్షన్ సమస్య గురించి, ఆసుపత్రికి సంబంధించిన ఇంటర్నెట్ సౌకర్యం కల్పించాలని తీర్మానించినట్లు తెలిపారు. సమావేశంలో మండల వైద్యాధికారి స్రవంతి, మండల విద్యాధికారి నకిరేకంటి రవి, ఏఓ అనిల్‌కుమార్, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ స్వప్న, హెచ్‌ఈఓ సీఎస్ రాజు, పీహెచ్ఎన్ శశిరేఖ, సూపర్‌వైజర్ సైదయ్య, ఏఎన్ఎం వీరమ్మ పాల్గొన్నారు.

అంజయ్య మృతి కాంగ్రెస్ పార్టీకి తీరని లోటు



నివాళులర్పిస్తున్న మాజీ మంత్రి దామోదర్‌రెడ్డి, ఏఐసీసీ సభ్యుడు రాంరెడ్డి సర్వోత్తమ్‌రెడ్డి

పెన్‌పహడ్ : మండల పరిధిలోని భక్తాళాపురం ఆవాసం యర్రంశెట్టిగూడెం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు యర్రంశెట్టి అంజయ్య మృతి కాంగ్రెస్ పార్టీకి తీరని లోటని మాజీ మంత్రి, సూర్యాపేట నియోజకవర్గ ఇంచార్జి రాంరెడ్డి దామోదర్‌రెడ్డి, ఏఐసీసీ సభ్యుడు రాంరెడ్డి సర్వోత్తమ్‌రెడ్డి అన్నారు. అంజయ్య ఆదివారం అనారోగ్యంతో మృతిచెందాడు. సోమవారం అంజయ్య మృతదేహంపై దామోదర్‌రెడ్డి, సర్వోత్తమ్ రెడ్డి పార్టీ జెండా కప్పి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించారు. కార్యక్రమంలో టీపీసీసీ కార్యదర్శి తూముల భుజంగరావు, కాంగ్రెస్ నాయకులు కొప్పుల వేణారెడ్డి, పార్టీ మండల అధ్యక్షుడు తూముల సురేష్‌రావు, పిన్నాని కోటేశ్వర్‌రావు, బుస్సా వీరయ్య, నల్లపు రామ్మూర్తి, చింతం వెంకటేశ్వర్లు, అడ్తి కేశవులు, యాట ఉపేందర్, యర్రంశెట్టి వెంకటేశ్వర్లు, నెమ్మాది వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

ఉద్యమకారుడికి కేంద్ర మంత్రి పరామర్శ

అర్వపల్లి: జాజిరెడ్డిగూడెం మండల కేంద్రానికి చెందిన తెలంగాణ రాష్ట్ర సాధన తొలి, మలిదశ ఉద్యమకారుడు, వినియోగదారుల సంఘం రాష్ట్ర నాయకుడు సుతారపు కిష్టయ్య అనారోగ్యానికి గురై హైదరాబాద్‌లోని నిమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు. సోమవారం కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ ఆయనను పరామర్శించారు. ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. మెరుగైన వైద్యం అందించాలని వైద్యులకు సూచించారు. కార్యక్రమంలో కిష్టయ్య సతీమణి లక్ష్మమ్మ, కూతురు, శారద ఎడ్యుకేషన్ చైర్ పర్సన్ పట్నం సుజాత, సుతారపు రవీందర్, అనిల్ పాల్గొన్నారు.



కిష్టయ్య కుటుంబ సభ్యులతో మాట్లాడుతున్న కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్

సంక్షేమ పథకాలపై అవగాహన



గుమ్మడవెల్లిలో కళాజాతా నిర్వహిస్తున్న వెన్నెల నాగరాజు బృందం

మద్దిరాల : తెలంగాణ సాంస్కృతిక సారథి ఈర్ల సైదులు కళాబృందం ఆధ్వర్యంలో సోమవారం మండల పరిధిలోని గుమ్మడవెల్లి,కుక్కడం గ్రామాల్లో కళాప్రదర్శన ద్వారా ప్రభుత్వ సంక్షేమ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా తెలంగాణ సాంస్కృతిక సారథి జిల్లా అధ్యక్షుడు వెన్నెల నాగరాజు మాట్లాడుతూ సంక్షేమ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. కార్యక్రమంలో రేట్నేని శ్రీనివాస్, యాకూబ్, కళా బృందం సభ్యులు మాగి శంకర్, గడ్డం ఉదయ్, మేడిపల్లి వేణు, పాలకుర్తి శ్రీకాంత్, ఉపేందర్, గజ్జి మంజుల, నెమ్మాది స్రవంతి, పోతరాజు శిరీష,సిరిపంగి రాధ పాల్గొన్నారు.

నష్టపోయిన రైతులను ఆదుకోవాలి



ఏపూర్‌లో వరి పొలాన్ని పరిశీలిస్తున్న నాయకులు

ఆత్మకూర్ (ఎస్): వర్షాలకు నష్టపోయిన రైతులను ఆదుకోవాలని ఐఎఫ్‌టీయూ జిల్లా ఉపాధ్యక్షుడు కునుకుంట్ల సైదులు కోరారు. సోమవారం మండల పరిధిలోని ఏపూర్ గ్రామంలో వర్షానికి నేల వాలిన వరి పొలాన్ని పరిశీలించారు. అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలన చేసి నష్టపోయిన రైతులకు పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో అరుణోదయ జిల్లా ప్రధాన కార్యదర్శి కాంచనపల్లి సైదులు, కొరివి శ్రీశైలం, కొమ్ము లింగయ్య, అవిర మల్లయ్య, కాంతయ్య, భిక్షం, లక్ష్మయ్య, వంశీ, సరిత, నవీన్, కోట యాదయ్య పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థి సాయంతో కళావేదిక నిర్మాణం



అర్వపల్లి జెడ్పీహెచ్‌ఎస్‌లో నిర్మించిన కళావేదిక

అర్వపల్లి: జాజిరెడ్డిగూడెం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆ పాఠశాల పూర్వవిద్యార్థి సాయంతో కళావేదిక నిర్మించారు. శాలిగౌరారం మండలం చిత్తలూరు గ్రామానికి చెందిన బ్రహ్మణపల్లి దశరథరామయ్య 1965–66సంవత్సరంలో జాజిరెడ్డిగూడెం జడ్పీహెచ్ఎస్‌లో హెచ్ఎస్సీ చదువుకున్నారు. తాను చదువుకున్న పాఠశాల అభివృద్ధికి ఏదైనా సాయం చేస్తానని పాఠశాల ఉపాధ్యాయులను తన తోటి స్నేహితుడు, రిటైర్డు హెచ్ఎం కుంభం రాంమ్మూర్తితో కలిసి వెళ్లి సంప్రదించగా కళావేదికను నిర్మించాలని సూచించారు. దీంతో ఐదు నెలల కిందట పనులను ప్రారంభించారు. సుమారు రూ.3.50 లక్షల వ్యయంతో కళావేదికను కట్టించారు. త్వరలో తన కుటుంబ సభ్యులతో కలిసి కళావేదికను ప్రారంభించి వినియోగంలోకి తేనున్నట్లు దాత, పూర్వ విద్యార్థి దశరథ రామయ్య తెలిపారు. కళావేదికను స్వచ్ఛందంగా నిర్మించిన పూర్వ విద్యార్థి దశరథరామయ్యకు ఎంఈఓ బాలునాయక్ కృతజ్ఞతలు తెలిపారు.

పంచాయతీ మంచినీటి సహాయకులకు శిక్షణ



మాట్లాడుతున్న డీఈఈ అజయ్‌కుమార్

తుంగతుర్తి: తుంగతుర్తి, నాగారం మండలాలకు చెందిన గ్రామపంచాయతీ మంచినీటి సహాయకులకు సోమవారం మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో శిక్షణ తరగతులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్‌డబ్ల్యూఎస్ డీఈఈ అజయ్‌కుమార్ మాట్లాడుతూ చేతిపంపుల, నీటి నిర్ధారణ పరిశీలించే విధానము, క్లోరినేషన్ గురించి నాలుగు రోజుల పాటు గ్రామపంచాయతీ సహాయకులకు అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు. తొలిరోజు మంచినీటి నిర్ధారణ పరిశీలించే విధానం, క్లోరినేషన్ గురించి అవగాహన కల్పించినట్లు తెలిపారు. కార్యక్రమంలో ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈఈ లు జాన్ ఫ్రెడ్, చందన, అశోక్, నవీన్ పాల్గొన్నారు.

విద్యార్థి ఉద్యమాల వేగుచుక్క.. పీడీఎస్‌యూ



సమావేశంలో మాట్లాడుతున్న రంగారెడ్డి

భానుపురి : విద్యార్థి ఉద్యమాలకు వేగుచుక్క పీడీఎస్‌యూ అని ఆ సంఘం వ్యవస్థాపక సభ్యుడు, ప్రజా వైద్యుడు డాక్టర్ కొప్పుల రంగారెడ్డి అన్నారు. సోమవారం పట్టణంలోని లక్ష్మీ గార్డెన్ లో 50 ఏళ్ల పీడీఎస్‌యూతో పెనవేసుకున్న పేగు బంధం – అనుభవాలు కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. అక్టోబర్ 24న హైదరాబాదులో జరిగే సభను విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు భద్ర య్య, ధర్మ అర్జున్, లక్ష్మాజి, కష్టారెడ్డి, డేవిడ్ కుమార్, మల్లయ్య, వెంకట్, కిరణ్, జనార్ధన్‌రెడ్డి, శంకర్, ఉపేందర్, వెంకటేశ్వర్లు, సింహాద్రి, సైదులు, అలుగుబెల్లి వెంకటరెడ్డి, నరసయ్య పాల్గొన్నారు.

● పోలీస్ అమరవీరులకు నివాళి





జిల్లా కేంద్రంలోని పరేడ్ గ్రౌండ్‌లో పోలీస్ అమరవీరుల స్థూపానికి నివాళులర్పిస్తున్న కుటుంబ సభ్యులు, ఎస్పీ సన్‌ప్రీత్‌సింగ్





నివాళులర్పిస్తున్న ఏఎస్పీ నాగేశ్వర్‌రావు, అమరవీరుల కుటుంబ సభ్యులు



అమరవీరుల కుటుంబ సభ్యులకు జ్ఞాపిక అందజేస్తున్న కలెక్టర్, ఎస్పీ

క్లుప్తంగా

ముఖ్యమంత్రికి ఎమ్మెల్యే కృతజ్ఞతలు



ముఖ్యమంత్రికి మొక్క అందజేస్తున్న ఎమ్మెల్యే మందుల సామేల్

తిరుమలగిరి : తిరుమలగిరి మండలం తొండ గ్రామంలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్, తిరుమలగిరిలో ప్రభుత్వ జూనియర్ కళాశాల, నియోజకవర్గానికి ఇండస్ట్రియల్ పార్కు మంజూరు చేసినందుకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ఐటీ, ఇండస్ట్రియల్ శాఖ మంత్రి శ్రీధర్‌బాబును సోమవారం హైదరాబాద్‌లోని సచివాలయంలో తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్ కలిసి కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం శాలువాతో ఘనంగా సన్మానించారు.

తహసీల్దార్‌కు సన్మానం



అర్వపల్లిలో తహసీల్దార్ శ్రీనివాసులును సన్మానిస్తున్న కాంగ్రెస్ నాయకులు

అర్వపల్లి: జాజిరెడ్డిగూడెం మండల తహసీల్దార్ జక్కర్తి శ్రీనివాసులు ఇటీవల గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ చేతుల మీదుగా ప్రతిభా పురస్కారాన్ని అందుకోవడాన్ని పురస్కరించుకొని సోమవారం అర్వపల్లిలో ఆయనను పలువురు సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శ్రీనివాసులు చేస్తున్న సేవలకు రాష్ట్ర స్థాయిలో అవార్డు దక్కడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో మలిదశ తెలంగాణ ఉద్యమకారుడు దిర్శనపు కృష్ణమూర్తి, నాయకులు పందిరి సురేందర్, కొమారి మల్లయ్య, మర్రిపల్లి సురేష్, దండ భద్రారెడ్డి పాల్గొన్నారు.

విద్యుత్ సమస్యలు పరిష్కరించాలి



సిబ్బందిని సన్మానిస్తున్న ఏఈ శ్రీకాంత్

అర్వపల్లి: గ్రామాల్లో విద్యుత్ సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని ఏఈ శ్రీనివాస్ కోరారు. జాజిరెడ్డిగూడెం మండలంలో లైన్ ఇన్‌స్పెక్టర్‌లుగా పనిచేస్తున్న జోయల్, వెంకటేశ్వర్లు తుంగతుర్తి మండలానికి, కాసర్ల పహాడ్ లైన్‌మన్‌గా పనిచేస్తూ కోదూరు–కొమ్మాలకు బదిలీ అయిన శ్యాంసుందర్‌రెడ్డిలను సోమవారం అర్వపల్లిలో విద్యుత్ ఏఈ వాస శ్రీకాంత్ సన్మానించారు. కార్యక్రమంలో మండల విద్యుత్ సిబ్బంది పాల్గొన్నారు.

పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు

అర్వపల్లి: పశువులకు వ్యాధులు సంక్రమించకుండా రైతులు ముందస్తుగా గాలికుంటు వ్యాధి నివారణ టీకాలను వేయించాలని మండల పశువైద్యాధికారి డాక్టర్ బి. అర్జున్ కోరారు. మండల పరిధిలోని వేల్పువర్లలో సోమవారం పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాల కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని పశువులకు టీకాలు వేశారు. కార్యక్రమంలో వీఎల్‌ఓ కేవీఎస్ పద్మ, పాల్గొన్నారు.

తుంగతుర్తి: రైతులు తమ పాడి పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేయించాలని మండల పశు వైద్యాధికారి డాక్టర్ నరేష్ సూచించారు. సోమవారం మండల పరిధిలోని అన్నారం గ్రామంలో పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు ప్రారంభించారు. కార్యక్రమంలో వెటర్నరీ సిబ్బంది రవికుమార్, గోపాలమిత్ర శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ అభ్యర్థి నర్సిరెడ్డిని గెలిపించాలని ప్రచారం



అర్వపల్లి కేజీబీవీలో ప్రచారం చేస్తున్న టీఎస్ యూటీఎఫ్ నాయకులు

అర్వపల్లి: టీఎస్ యూటీఎఫ్ ఎమ్మెల్సీ అభ్యర్థి అలుగుబెల్లి నర్సిరెడ్డిని రెండోసారి ఎమ్మెల్సీగా గెలిపించాలని ఆ సంఘం మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కాకి శీనయ్య, నోముల వెంకటేశ్వర్లు కోరారు. నర్సిరెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరుతూ మండల పరిధిలోని అర్వపల్లి కేజీబీవీలో సోమవారం ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో సంఘం నాయకులు చొల్లేటి వెంకటేశ్వర్లు, జటంగి నాగయ్య, వీరన్న పాల్గొన్నారు.

మాల మహానాడు గ్రామ కమిటీ ఎన్నిక

నాగారం : మాల మహానాడు ఫణిగ్రామ గ్రామ కమిటీని సోమవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సంఘం గ్రామ శాఖ అధ్యక్షుడిగా గోరెంట్ల సామేల్, ఉపాధ్యక్షుడిగా యాట ప్రకాష్, ప్రధాన కార్యదర్శిగా ప్రసాద్, కార్యదర్శిగా కర్నే అఖిల్, కోశాధికారిగా కదారి మల్లయ్యను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.